క్లుప్తంగా...

రేపటి నుంచి వైభవంగా బ్రహోత్సవాలు

ఘట్‌కేసర్: ఎదులాబాద్ శ్రీ గోదాదేవి సమేత మన్నారు రంగనాయక స్వామి బ్రహోత్సవాలు గురువారం ప్రారంభం అవుతాయని ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు, టీపీ పురుషోత్తమాచార్యులు తెలిపారు. బ్రహ్మోత్స వాలకు హాజరయ్యే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ఈనెల 23 వరకు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు.

94 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 94 మంది అధికారులు,ఉ ద్యోగులకు మంత్రి మల్లారెడ్డి ప్రశంసా పత్రాలు అందజేశారు. మంగళవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో 77వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను పురస్కరించుకుని ఈ అవార్డులు అంద జేశారు.జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి ,జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ ,జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్, డీఆర్‌ఓ హరిప్రియ,రాంమోహన్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుంచామని, ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో ఉందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మేడ్చల్ కలెక్టరేట్ లోమహిళా సంఘాలకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మేడ్చల్‌ను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లెందుకు కృషి చేయాలని అధికారులను కోరారు.

బహుమతుల ప్రదానం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

మేడ్చల్ రూరల్: మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో మామిండ్ల చంద్రయ్య యాదవ్ జ్ఞాపకార్థం నిర్వహించిన వాలీబాల్ టోర్నీ విజే తలకు నిర్వాహకులు, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు రాహుల్‌యాదవ్, కుటుంబికులు బహుమతులు ప్రదానం చేశారు. టోర్నీ విజేతగా నిలిచిన శ్రీకాంత్ జట్టుకు రూ.10 వేలు, రన్నర్‌గా నిలిచిన శ్రీధర్ జట్టుకు రూ.5 వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీ అం దజేశారు. వైస్ ఎంపీపీ వెంకటేశ్, మాజీ ఎం పీటీసీ నాగమణి, వార్డు సభ్యులు రాముగౌడ్, భాస్కర్, రమేశ్, సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు


మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మేడ్చల్ రూరల్: ఆజాదీకా అమత్ మహో త్సవాల్లో భాగంగా మండలంలోని ఎల్లంపేట్ గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొ క్కలు నాటారు. గ్రామంలో నిర్వహించిన స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి,జెడ్పీటీసీ శైలజ, ఎంపీడీఓ పద్మావతి, ఎంపీఓ రవినాయక్, గ్రామ సర్పంచ్ వెన్నెల రామకష్టుడు, ఎంపీటీసీ కుమార్‌యాదవ్, వార్డు సభ్యులు, మహిళలు గ్రామ పరిధిలోని రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు.

నూతన కమిటీ ఎన్నిక

ఘట్‌కేసర్: అంకుషాపూర్ స్వామి వివేకానంద ఆర్ట్స్ అసోసియేషన్ 32 వసంతాలు పూర్తి చేసు కున్న సందర్భంగా మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రణధీర్, ఉపాధ్యక్షులుగా రేష్మిత్‌రెడ్డి, సాయికుమార్‌ము దిరాజ్, ప్రధాన కార్యదర్శిగా సాయికుమర్‌ము దిరాజ్, కోశాధికారిగా లక్ష్మారెడ్డి, సాంస్కతిక శాఖ ఇన్‌చార్జ్‌గా మారుతిరెడ్డి, సలహాదా రులుగా సీనియర్ సభ్యులను ఎన్నుకున్నారు.

సమరయోధులకు సత్కారం

సాక్షి, మేడ్చల్ జిల్లా: స్వాతంత్ర్య సమరయోధు రాలు జన బాయిని మంత్రి మల్లారెడ్డి శాలువాతో సత్కరించటంతోపాటు ఆమెకు పాదాభివంద నాలు చేశారు. అలాగే, మిగతా సమరయోధుల ను కూడా పూలు,శాలువాలతో ఘనంగా సన్మా నించారు. జెడ్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి జిల్లా కలె క్టర్ అమోయ్ కుమార్ పాల్గొన్నారు.



పేదల అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లు

- గృహలక్ష్మి కింద 15 వేల ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం
- బీసీ బంధు కింద 300 మందికి రూ.15 కోట్లు మంజూరు
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి


గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి మల్లారెడ్డి

సాక్షి, మేడ్చల్ జిల్లా: పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు , నైపుణ్యాభి వృద్ధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లాలోని వనరులను ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా వినియోగించుకోవటం ద్వారా ప్రగతికి బాటలు వేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకుని మేడ్చల్ కలెక్టరేట్ మైదా నంలోఆయన జాతీయ పతాకాన్ని ఎగుర వేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సం దర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టీఎస్ఐపాస్ కింద మేడ్చల్ జిల్లాలో ఇప్పటివరకు 5937 ఔత్సా హిక పారిశ్రామికవేత్తలకు వివిధ శాఖల నుంచి 10,236 అనుమతులు ఇప్పించామన్నారు.



- ఘటకేసర్ సివిల్ హాస్పిటల్, ఏహెచ్ మల్కాజిగి రి, యూపీహెచ్‌సి కూకట్ పల్లి,సిహెచ్సి మేడ్చల్ లలో గర్భిణీల కోసం రూ. కోటితో స్కాన్ పరిక రాలను అందుబాటులోకి తీసుకు వచ్చామని మంత్రి తెలిపారు. జిల్లాకు రూ. 50 లక్షలతో మూత్రపిండాల వ్యాధులతో బాధపడే రోగులకు ఉపయోగపడే డయాలసిస్ కేంద్రం మంజూరైం దన్నారు.
- ఘట్కేసర్, కీసర, మేడ్చల్,ఎంసీపల్లి,శామీర్పేట్ మండలాలలో 47 ఎకరాల విస్తీర్ణంలో బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామన్నారు.
- బీసీ కుల వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం కింద 300 మంది లబ్ధిదారులకు 100 శాతం సబ్సిడీతో రూ.15 కోట్లు మంజూరు కాగా, చెక్కులు పంపిణీ చేశామన్నారు.
- మైనార్టీ బంధు పథకం కింద క్రిస్టియన్, మైనా ర్టీల కోసం వంద శాతం సబ్సిడీ కింద ఆన్‌లైన్ దరఖాస్తులను తీసుకుంటున్నామన్నారు.
- గృహలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 15 వేల మం ది ఇళ్లు నిర్మించుకోవటానికి ఒక్కోలబ్ధిదారునికి రూ.3 లక్షల చొప్పున మంజూరు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.
- హరితహారం కింద 63.90లక్షల మొక్కల కుగాను, ఇప్పటివరకు 35.77 లక్షల మొక్కలు నాటామన్నారు. మేడిపల్లి,దూలపల్లి,కండ్లకో య,నారపల్లి, నాగారంలో అటవీ శాఖ అధ్వర్యం లో అర్బన్ పార్కులు అభివృద్ధి చే స్తున్నామ న్నారు. అటవీ భూములను రక్షించడానికి గొలుసు లింక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ ,జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభి షేక్ ఆగస్త్య ,డీఆర్‌ఓ హరిప్రియ,డీసీపీ శబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి

ఘట్‌కేసర్: పట్టణంలోని రెడ్డి భవనంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల మేనిఫేస్టోలో రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెడ్డి కార్పొరేషన్ కొరకు దఫాలుగా ఉద్యమాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించలేదని, ఈ విషయమై ప్రభుత్వం లో ఉన్న పెద్దలపై ఒత్తిడి తీసుకొచ్చి కార్పొరేషన్ ఏర్పాటు దిశగా పని చేయాలని సర్వసభ్య సమావేశం లో ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో ఎఫ్ఎస్ సీఎస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్ ధర్మారెడ్డి, సంఘం ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటించిన మహేందర్‌రెడ్డి



మేడ్చల్ రూరల్: మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్, మంత్రి మల్లారెడ్డి తనయుడు చామకూర మహేందర్‌రెడ్డి మండలంలోని రాజబొల్లారం, పూడూర్, మునీరాబాద్ గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. కులసంఘాలు, ఆలయాల నిర్వా హకులకు సొంత డబ్బులు అందజేశారు. రాజబ ొల్లారం గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభించగా, పూడూర్, మునీరాబాద్ గ్రామాల్లో కొనసాగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్‌యాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యం


హారిక (ఫైల్)

జవహర్‌నగర్: యువతి అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటచేసుకుం ది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగి రిగుట్ట పెద్దకుందుకూరుకు చెందిన గట్టు హారిక (21) కుటుంబసభ్యులతో కలిసి జవహర్‌నగర్‌లో నివాసముంటున్నారు. ఈ నెల 14వ తేదీన హారిక ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం తెలిసిన చోటల్లా వెతికిన లభిం చకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


మేడ్చల్‌లో త్రివర్ణ పతాకంతో ఎస్ఎఫ్ఐ విద్యార్థుల ర్యాలీ

మేడ్చల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. వాడ వాడలా ముప్పన్నెల జెండా రెపరెపలాడింది.అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పార్టీ కార్యాల యాల్లో జెండాలను ఎగురవేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద, అంబేడ్కర్ భవనం వద్ద, పట్టణం లో నిర్మిస్తున్న ముస్లిం షాదీఖానా వద్ద మంత్రి మల్లారెడ్డి పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు.


మండల పరిషత్ కార్యాలయంలో..


బీఆర్ఎస్‌కెవి కార్యాలయం వద్ద..


మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న మంత్రి మల్లారెడ్డి


ఎంసీ పల్లి ప్రాథమికఆరోగ్యకేంద్రం వద్ద


నాగారంలో..


ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ సూట్‌లను అందజేస్తున్న సర్పంచ్ జాం రవి


త్రివర్ణ పతాకంతో అలంకరించిన ఎల్లంపేట్ శివుడు


పారిశుధ్య కార్మికులకు దస్తులు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి


కీసర ఎంపీడీఓ కార్యాలయం..


దమ్మాయిగూడ మున్సిపాలిటీలో..


పోచారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో చైర్మన్ కొండల్‌రెడ్డి


శామీర్‌పేటలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్‌లో జెండాను డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాస మూర్తి



అవుషాపూర్ మౌంట్ ఫోర్ట్ స్కూల్లో..


ఘట్‌కేసర్‌లో చైర్ పర్సన్ పావనీజంగయ్య


నారపల్లి శ్రీరాంనగర్‌లో..


ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో..


జాతిపిత మహాత్మ గాంధీ వేషధారణలో విద్యార్థి


సంస్కృతి టౌన్‌షిప్‌లో..


ఘట్‌కేసర్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో..


ఘట్‌కేసర్‌లో పీఎస్‌లో సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సైలు